## PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 321 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 14 నవంబర్ 2025


### పెరుగుతున్న చలి తీవ్రత




### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే...




# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

● ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ ● వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ ● ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం ● హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు ● ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




**న్యూఢిల్లీ, నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదా రులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందు కు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మిగతా2లో...



## ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా...

**- విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధి లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదు వుతున్న విద్యార్థులందరికీ మిగతా2లో...



## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

**అటవీ అధికారులకు డిప్యూటి సిఎం సూచన**

**అమరావతి,నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏనుగుల సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత మిగతా2లో...

## బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు రంగం సిద్ధం

**ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ప్రారంభం**

**పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే**



**న్యూఢిల్లీ, నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేసింది. శుక్రవారం ఉదయం 8.00 గంటలకు ఈ ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు జరుపుతారు. అనంతరం అంటే.. 8.30 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభ మవుతుంది. అందుకోసం మిగతా2లో...

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

- ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ
- మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్
- సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం



**న్యూఢిల్లీ, 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్డ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయి తే అంతకు ముందే మిగతా2లో...

## విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన

**వేలాదిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని వెల్లడి**




**విశాఖపట్నం,నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ద్వారా 430మందికి మిగతా2లో...

## జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు**

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి**



**హైదరాబాద్, నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమ వుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధిం చిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థు లు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

- కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం




**హైదరాబాద్, నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు మిగతా2లో...

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

**సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి**

**కేంద్రానికి మరోమారు లేఖ రాసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్, నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన మిగతా2లో...




## ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

- 32 కార్లతో వరుస పేలుళ్ల కోసం రెడీ అయిన ముష్కరులు
- డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలన్న భారీ స్కెచ్
- దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించి ఒదని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిధానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయ దానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎలాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

**సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు**

**అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక**



**హైదరాబాద్,నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10-12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# ఎర్రకోట ఘటన వెనక నివ్వెలాంటి నిజాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్-ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు.

ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు.

## విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైరెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చ్, కస్టమర్ డెలివరీ ఎక్స్‌లెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ చేపట్టనుంది.

## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో గురువారం ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగా నూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్స్ట్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.

## బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

243 రిటర్నింగ్ అధికారులు, 243 పరిశీలకుల ఈ ఓట్ల లెక్కింపును పర్యవేక్షించనున్నారు. ప్రతి టేబుల్ వద్ద ఒక సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో- ఆబ్జర్వర్లతో సిబ్బందిని ఏర్పాటు చేశారు. అందుకోసం ఎన్నికల సంఘం 4,372 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేసింది. అభ్యర్థులు నియమించిన 18 వేల మందికిపైగా ఏజెంట్స్ సైతం ఈ లెక్కింపు పక్రియను పర్యవేక్షిస్తారు. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. నవంబర్ 6వ తేదీన 121 స్థానాలకు, నవంబర్ 11వ తేదీన 122 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ రెండు విడతల్లో ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూకట్టారు. దీంతో 67.13 శాతం పోలింగ్ నమోదయింది. 1951 తర్వాత.. ఆ రాష్ట్రంలో ఇంత భారీగా పోలింగ్ నమోదకావడం ఇదే తొలిసారి. ఇక ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందంటూ ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనే దానిపై శుక్రవారం సాయంత్రానికి స్పష్టత రానుంది. మరో వైపు ఈ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు కూడా ఇదేరోజు ప్రకటించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం సైతం ఉంది.ఈ అసెంబ్లీ స్థానానికిమంగళవారంఅంటే.. 11వ తేదీన ఉప ఎన్నికను నిర్వహించారు.

## పూణె-బెంగుళూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొన్న కంటెయినర్**

**దాదాపు 9మంది మృతి చెందినట్లు సమాచారం**

**ముంబై,నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):**మహారాష్ట్రలో పుణెళి - బెంగళూరు జాతీయ రహదారి లోని నవలే వంతెనపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్.. ఎదురుగా వస్తున్న వాహనాలను వేగంగా ఢీ కొట్టంది. ఆ వెంటనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యధిక వేగంతో వస్తున్న కంటైనర్ ట్రక్.. నియంత్రణ కోల్పోయిందని పోలీసులు తెలిపారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు.. రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా...

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. ఔంఈఇఆ, ఔఅఅఈ సంస్థలకు పంటల నాణ్యత సడలింపు ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు ఔంఈఇఆ, ఔఅఅఈ సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే...

**బీసీల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్**






**పరకాల,నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ కేంద్రంలో బస్టాండ్ దగ్గర రాష్ట బీసీ జేఏసీ పిలువు మేరకు గురువారం రోజు బీసీ ధర్మ పోరాట దీక్ష కార్యక్రమం జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదా లపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ యొక్క కార్యక్రమానికి పద్మశాలి సంఘం నాయకులు పోరండ్ల సంతోష్ అధ్యక్షత వహించారు ఈ బీసీల ధర్మ పోరాట దీక్ష శిబిరాన్ని ఎస్సీ ఎస్టీ రాష్ట్ర నాయకులు సోదా రామకృష్ణ మడికొండ శ్రీనులు పాల్గొని బీసీ కుల సంఘ0 నాయకులకు పూలమాలలు వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించినారు.ఈ యొక్క బీసీల ధర్మ పోరాట దీక్షకు మద్దతుగా పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ లిపగడాల కాళీ ప్రసాద్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సోదా రామకృష్ణ కాళీ ప్రసాద్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్ వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పార్లమెంటులో ప్రత్యేక బిల్లు పెట్టి రాజకీయాలలో మరియు విద్య ఉద్యోగాల లో 42 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీల ఎదుగుదలకు కృషి చేయాలని అన్నారు. దీక్ష శిబిరం సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. ఈ యొక్క దీక్ష శిబిరాన్ని సాయంత్రము 4:00 గంటలకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస చారి సందర్శించి బీసీ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమి0ప చేసినారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘ నాయకులు మార్కా రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, బెజ్జంకి పూర్ణ చారి, కోడెల శ్రీనివాస్, బాలాజీ స్వామి, నల్లెల అనిల్, మొలుగూరి మురళి, రామ్మూర్తి, కోడెల సతీష్, మహేందర్ రాపర్తి కిరణ్ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘ నాయకులుమడికొండ సంపత్ కుమార్ పాలకుర్తి శ్రీనివాస్ సయ్యద్ మక్సుద్ దండ్రే శంకర్ శనిగరపు రాజు కర్రే రమేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి**

**నడికూడ మండలంలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**











**నడికూడ,నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండలంలోని చర్లపల్లి, పులిగిల్ల ,రాయపర్తి, నర్సక్కపల్లి,చౌటుపర్తి, నడికూడ ,ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో 1కోటి43 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నా మన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు.అలాగే వెంకటేశ్వర్ల పల్లి, నార్లాపూర్, రాయపర్తి, చర్లపల్లి, నడి కూడా గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నర్సంపేటలో మహా ధర్మ పోరాట దీక్ష

**బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి**

**జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసిన నాయకులు**






**నర్సంపేట నవంబర్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలో అమరుల స్థూపం ఎదురుగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్ష బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బిసి సీనియర్ నాయకులు కుసుమ భద్రయ్య, విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ జగదీశ్వర్ లు ప్రారంభించారు. ఈ దీక్ష కార్యక్రమంలో రాజకీయ నాయకులతో పాటు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు రాజ్యాంగ సవరణ చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలే బాధ్యత వహించి అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ బిల్లును ఆమెనింపజేసి బీసీలకు రీజనల్ కల్పించాలని వ్యక్తులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర కేంద్ర ప్రభుత్వం బీసీలకు అనుకూలంగా ఉంటుందో లేక బీసీ ద్రోహులుగా ఉంటుందో కేంద్రం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో అష్టాంగ ఆందోళనకు బీసీ సమాజం సహచర సామాజిక కులాలు స్పందించి ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షలో అన్ని పార్టీలు బీసీ కుల సంఘాలు బీసీ జేఏసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం నాయకులు విద్యార్థి సంఘాలు కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమాన్ని విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ జగదీశ్వర్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కల్లపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, ప్రముఖ వైద్యులు డాక్టర్ కావటి విజయ్ లు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు నందగిరి రజనీకాంత్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సంపేట డివిజన్ యూత్ అధ్యక్షులు డ్యాగం శివాజీ, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, ఎం సిపిఐ యు నాయకులు కొత్త కొండ రాజమౌళి, ఎం సి పి ఐ యు రాష్ట్ర మహిళా నాయకురాలు వంగాల రాగ సుధా, బీసీ జేఏసీ నాయకులు కుమారస్వామి, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్ యాదవ్, రజక సంఘం అధ్యక్షులు బీసీ జేఏసీ కన్వీనర్ కొల్లూరి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, కార్యదర్శి కానుగుల కుమార స్వామి యాదవ్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్, మండల అధ్యక్షులు రాజుల పాటి సూరయ్య, కార్యదర్శి దాడి రాజు, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, బీసీ మహిళా నాయకురాలు బండి విజయ, ముంజ లక్ష్మి, కారుపోతుల శ్రీదేవి, నర్సంపేట పట్టణ నాయకులు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, మారపాక రమేష్, మద్దెల కొమురయ్య యాదవ్ లు పాల్గొన్నారు

# వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాళోజి వర్ధంతి




**హనుమకొండ,న్యాయవి భాగం నవంబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజాకవి, మహాకవి కాళోజీ నారాయణరావు 24వ వర్ధంతి కార్యక్రమం వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ అధ్యక్షత న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు మాట్లాడుతూ.... "తెలంగాణ తొలిపొద్దు కాళోజీయని'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి,అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి.అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు'అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ గారంటూఅన్నపు రాశులు ఒకచోట – ఆకలికేకలు ఒకచోట అంటూ సమాజంలోని అసమానతలను అక్షర యోధుడై దునుమాడి సమసమాజం కోసం పోరాడారని,ప్రజల ఆవేదనను బడిపలుకులతో గాక, పలుకుబడుల భాషలో పలికించిన నిజమైన ప్రజా కవి కాళోజీ గారని ఆయనను స్మరించుకోవడం మనందరికీ స్ఫూర్తిదాయకం అంటూ వారి ఆశయాల వెలుగులో ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో ముందుకు సాగి అసమానతలు లేని సమాజాన్ని సాధించాలని బార్ అసోసియేషన్ తరపున పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా న్యాయవాదులు కాళోజీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి సిరుమళ్ల అరుణ, సీనియర్ ఈసి సభ్యుడు ఇజ్జేగిరి సురేష్, మహిళా ఈసి సభ్యురాలు తోట అరుణ, బార్ కౌన్సిల్ సభ్యుడు బైరపాక జయాకర్, అలాగే సీనియర్ న్యాయవాదులు తీగల జీవన్ గౌడ్, ఇ.ఆనంద్ మోహన్, రాచకట్ల కృష్ణ, గంధం శివ, ఓరుగంటి కోటేశ్వర్, సిద్దం యుగేందర్, మరియు ఇతర పలువురు న్యాయవాదులు పాల్గొని నివాళులర్పించారు.

# కవి అందెశ్రీకి ఘన నివాళి...



**చిట్యాల నవంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో సామాజిక కార్యకర్త, అంబెడ్కర్ ఫేలోషిప్ అవార్డు గ్రహీత నోముల శివశంకర్ ఆధ్వర్యంలో , స్వర్గియ,డాక్టర్ అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చల్లగరిగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పిఆర్ టియు చిట్యాల మండలం అధ్యక్షులు బండి శ్రీనివాస్ పాల్గొని అందెశ్రీ చిత్ర పటానికి పూల మాల వేసి రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ అందెశ్రీ ని ప్రకృతి కవిగా అభివర్ణించారు,అయన తెలంగాణ మలి దశ ఉద్యమ పాటలు వ్రాసి, పాడి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసి, తన పాటల ద్వారా తెలంగాణ సమాజాన్ని ఉర్రూతలూగించినారు , తను వ్రాసిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే పాటను ప్రభుత్వం గుర్తించి ప్రార్థన గీతంగా ఆలపిస్తున్నారాని ఆయన గురించి కొనియాడారు... ఈ కార్యక్రమంలో మాజీ SMC ఛైర్మన్ మ్యాదరి వీరాస్వామి, యూత్ నాయకులు కొల్లూరి అశోక్, రామస్వామి, సోమిడి రఘుపతి, ఎస్.వెంకటప్రసాద్ గారు తదితరులు పాల్గొన్నారు

# అశోక్ నగర్ గ్రామంలో గృహాలకు రిజిస్ట్రేషన్ కాకపోవడం విడ్డూరం

- గ్రామానికి అనుకోని పొలాలకు పట్టాలుంటాయి
- గృహాలకు పట్టాలుండవు , పేరు కే పెద్ద గ్రామపంచాయతీ...
- అశోక్ నగర్ గ్రామస్తుల ఆవేదన



**ఖానాపూర్, నవంబర్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామం మండల్లోనే మేజర్ గ్రామపంచాయతీ, నివాస స్థలాలు మరియు గృహాలకు రిజిస్ట్రేషన్ కాకపోవడం విడ్డూరం. ఉంది అశోక్ నగర్ గ్రామం చుట్టూ పట్టా భూములు ఉన్నా కూడా గ్రామంలోని గృహాలు మాత్రం రిజిస్ట్రేషన్ కు నోచుకోవడం లేదు, గ్రామం పక్కన పెట్రోల్ బంకు కలదు. పెట్రోల్ బంక్ నిర్మించాలంటే పట్టా భూమి తప్పనిసరి, పెట్రోల్ బంక్ కు పొలానికి పట్టా ఉండగా గృహాలకు పట్టా లెందుకుండావు అని గ్రామస్తులు ఆవేదన, ఉద్యోగులు వ్యాపారస్తులు మధ్యతరగతి ప్రజలు బ్యాంకు లోను తీసుకుని ఇల్లు కట్టుకుందామంటే రిజిస్ట్రేషన్ లేదని తిరస్కరిస్తున్నారు, నర్సంపేట నియోజకవర్గంనకు 7 కిలోమీటర్లు దూరంలో ఉన్న అశోక్ నగర్ గ్రామం భవిష్యత్తులో నర్సంపేట పట్టణం మరియు అశోక్ నగర్ గ్రామాలు కలిసే అవకాశం ఉన్నది. గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలో పాఖల సరస్సు పర్యాటక కేంద్రంగా విలసిల్లుతుంది. భవిష్యత్తు లో అభివృద్ధి చెందే గ్రామం కాబట్టి రెవెన్యూ అధికారులు, ఈ విషయంపై స్పందించి, విచారణ చేసి అశోక్ నగర్ గ్రామ ప్రజలకు నివాస గృహాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**● విసీకే విముక్త చిరుతల పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్**



**చిట్యాల నవంబర్ 13 (పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో విసీకే పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయాలని విద్యార్థులకు ఫ్రీ బస్సు పాస్ కల్పించాలని అదేవిధంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించి విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో విసికె యూత్ విభాగం విద్యార్థి నాయకులు మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు

## రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా పత్తి కొనుగోలు చేయాలి






**చిట్యాల, నవంబరు 13(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని బాల మృగన్ జీన్నింగ్ మిల్లు సిసిఐ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించిన చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ యాదవ్ బిఅర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ అనంతరం వారు మాట్లాడుతూ. రైతుల నుండి సీసీఐ కేంద్రం వారు మరియు అధికారులు యాజమాన్యాలు కుమ్మక్కై రైతుల నుండి క్వింటాలుకు 10 కిలోల చొప్పున దోపిడీ చేస్తున్నారు.వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు సీసీఐ వారు తేమ శాతం లెక్కచేయకుండా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం రవీందర్. వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్.మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, మండల యూత్ ప్రెసిడెంట్ తౌటం నవీన్, టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ మండల్ నాయకులు సాదా మల్లయ్య పాండాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, ఏలేటి రాజు పర్లపల్లి భద్రయ్య,దామెర రాజు.నోముల నాగరాజు మరి నరేష్ .శ్రీనివాస్ తదితరులు. పాల్గొన్నారు.

## సైనిక పాఠశాలలో స్ఫూర్తి అవగాహనా సదస్సు: ఎంపీడీఓ అద్వైత





**ఖానాపూర్, నవంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలలోని అశోక్ నగర్ సైనిక పాఠశాలో స్ఫూర్తి అవగహన సదస్సు కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ అద్వైత పాల్గొని విద్యార్థులకు చదువు పట్ల క్రమశిక్షణ కల్గి ఉండాలని, పరీక్ష లలో ముందుడాలని, ఆటపాటలతో ముందుకు వెళ్లాలని, యపిఎస్సి, పెద్ద, పెద్ద ఉద్యోగలు తెచ్చుకోని భవిష్యత్తు లో ముందుండాలని అన్నారు. మద్యానికి, గంజాయి కి చెడు అలవాటులకు దూరం గా ఉండాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమలో సైనిక పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయనిలు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీరోల్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ

**● జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**








**సీరోలు నవంబర్.13(పి.సి.డబ్ల్యూ న్యూస్):** గురువారం మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాటశాలను జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాటశాలలోని స్టోర్ రూం, కంప్యుటర్ ల్యాబ్, వంటగది ని పరిశీలించి స్టాక్ రిజిష్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. కూరగాయలను పరిశుభ్రమైన ప్రదేశాల్లో ఉంచాలని సూచనలు చేశారు. టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, చుట్టూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను పరిశీలించారు. ఈ తనిఖీ లో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో గౌస్, ప్రిన్సిపాల్, ప్రదానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్, డెవెలప్‌మెంట్ కమిటీ ప్రెస్ మీట్...



**కరీంనగర్,నవంబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):**ఈ నెల 18న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ఆజ్మతుల్లా హుస్సేన్ కరీంనగర్ పర్యటన సందర్భంగా జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ , డెవెలప్ మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నేడు నగరంలోని హోటల్ మైత్రి లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్, డెవెలప్ మెంట్ కమిటీ చైర్మన్ సమద్ నవాబ్ మాట్లాడుతూ ఈ నెల 18న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ఆజ్మతుల్లా హుస్సేన్ గారు మరియు వారి కమిటీ సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి పర్యటనలో భాగంగా నగరంలోని కరీంనగర్ ఫంక్షన్ హాల్ లో ఉమిద్ పోర్టల్ వక్ఫ్ కు సంబంధించిన మూడు అంశాల మీద చర్చ నిర్వహించనున్నారు. మరియు వాటికి సంబంధించి ఈ సమావేశానికి హాజరయ్యే సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది.కావున ఈ అవగాహన సదస్సుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఈద్గా, దర్గా, ఖబ్రస్తాన్, మస్జీద్, మదర్సా కమిటీ అధ్యక్షులు, సభ్యులు, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నేతలు మైనారిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు యం.డి. లయీక్, అబ్దుల్ రెహమాన్, ఎండి చాంద్, ఇర్ఫాన్, మొహమ్మద్ ఖలీముద్దీన్, మహమ్మద్ ఆమేర్, మన్సూర్, తవక్కలి తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ నుంచి డాక్టరేట్ పొందిన చుక్కలతను సన్మానించిన బిజెపి రాష్ట్ర నేతలు పుల్లెల పవన్, సొల్లు అజయ్ వర్మ...



**కరీంనగర్,నవంబర్13(పీసీడబ్ల్యూన్యూస్):**కరీంనగర్ పట్టణం ఉస్మాన్ పుర కు చెందిన చుక్క నరసయ్య పోచమ్మ, దంపతుల కూతురు చుక్కలత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు.. సొల్లు అజయ్ వర్మ డాక్టర్ పుల్లెల పవన్ లు గురువారం రోజున ఆమెను ఘనంగా సన్మానించారు... ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో " రీసెర్చ్ స్కాలర్స్ ఆస్పిరేషన్స్, జాబ్ అపోర్చునిటీస్ అండ్ ఎడ్యుకేషనల్ వేస్టేజీ- ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను చుక్క లతకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. కరీంనగర్ ఉస్మాన్ పుర కు చెందిన చుక్క లత తండ్రి బాల్యంలోనే మృతి చెందారు.తల్లి పోచమ్మ స్వీపర్ గా పనిచేస్తూ లత ను పోషిస్తూ చదివించింది. తన తల్లి ఆశయం తో పాటు తన ఆకాంక్షల మేరకు చుక్క లత చిన్ననాటి నుంచి ఇష్టంతో కష్టపడి చదువుతూ నాలుగు పీజీ కోర్సులతోపాటు ఒక బిఈడి కోర్సును పూర్తి చేసి ఓయూ సోషియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ కోర్సును కూడా పూర్తిచేసి డాక్టరేట్ ను సాధించింది. పీహెచ్డీ కోర్స్ చేస్తున్న క్రమంలోనే తన తల్లి క్యాన్సర్ బారిన పడి మరణించింది. అయినప్పటికీ అధైర్య పడకుండా మొక్కవోని దీక్షతో పరిశోధన పూర్తిచేసి చుక్క లత డాక్టరేట్ ను పొందింది. తన పరిశోధనకు సహకరించిన ఓయూ సోషియాలజీ విభాగం అధ్యాపకులు,ఇతర మిత్రులకు చుక్కలత కృతజ్ఞతలు తెలిపారు. తన డాక్టరేట్ ను తల్లిదండ్రులైన చుక్క నరసయ్య పోచమ్మలకు అంకితం ఇస్తున్నట్లు డాక్టర్ లత తెలిపారు.


# 45 డివిజన్లో ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి





**కరీంనగర్,నవంబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని మరియు నిర్ణయాత్మకమైనదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు వివిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని 45వ డివిజన్లో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని మరియు ఇది వారి ప్రాథమిక కర్తవ్యం అని గుర్తు చేశారు. ఓటు ద్వారా ప్రభుత్వం ఏర్పడుతుందని మరియు ఆ ప్రభుత్వం ద్వారా ప్రజలకు కావలసిన వసతులను కల్పించబడతాయని తెలిపారు అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో ఓటు హక్కుకు చాలా విలువ.. ప్రత్యేకత ఉన్నదని మరియు ఓటరును చాలా గొప్పగా పరిగణించబడతారని గుర్తు చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని మరియు ప్రతిష్టాత్మకమైన ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకొని పౌరునిగా బాధ్యతలను చక్కగా నిర్వర్తించాలని సూచించారు. ఓటు హక్కు పొందిన వారు ప్రభుత్వాన్ని ప్రభావితం చేయవచ్చని మరియు ప్రజలకు వసతులు కల్పించడానికి ఈ ఓటు హక్కు చాలా ఉపయోగపడుతుందని తెలుపుతూ ప్రతి పౌరుడు ఓటు హక్కును సక్రమంగా ఎటువంటి ప్రలోభాలకు ఆకర్షితులు కాకుండా సరైన రీతిలో వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శ్రావణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వాసు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ అభిలాష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు, తాళ్లపల్లి శ్రీకాంత్, రాహుల్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్, ఆశీష్ గౌడ్, ప్రవీణ్ అంజన్ స్వామి, అజీత్ పండిత్, మహమ్మద్ ఎంజాయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మణికంఠ సేవాసమితి ఆధ్వర్యంలో 41 రోజులు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం



**ఉప్పల్ నవంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు 41 రోజులు అన్నప్రసాద కార్యక్రమం నవంబర్ 21వ తేదీ నుండి 31 డిసెంబర్ వరకు అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని 21వ తేదీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కీర్తి సంతోష్ రాజ్ కు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా మణికంఠ సేవా సమితి అధ్యక్షులు జిల్లా హరిబాబు గుప్త మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో 16 సంవత్సరాల నుండి 41 రోజులు అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈనెల 21వ తేదీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం గురు స్వామి య.స్.ఆచార్య ఆత్రేయ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారని, అన్నదాన ప్రసాద కార్యక్రమానికి సహకరిస్తున్నటువంటి దాతలకు, కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గుద్దేటి శరణ్యయ్య, అన్నదాన ప్రసాద కమిటీ చైర్మన్ మంచాల వీర ప్రకాష్ గుప్త, జూలూరి విజయకుమార్ తదితరులు ఆహ్వాన పత్రిక అందించారు.

# ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**శివనగర్‌లో శానిటేషన్ తనిఖీల నిర్వహణ...**

**సెట్ బ్యాక్ నిబంధనలు పాటించేలా చూడాలని అధికారులకు ఆదేశం....**



**హన్మకొండ,నవంబర్13(పీసీడబ్ల్యూన్యూస్):** ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శానిటేషన్ తనిఖీల్లో భాగం గా బల్దియా పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లో కమిషనర్ ఆకస్మికం గా శానిటేషన్ తనిఖీ లతో పాటు పోతన నగర్ లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి స్వచ్ఛ ఆటో రూట్ ఆప్టిమైజేషన్ ప్రకారం తిరుగుతుందా? స్వచ్ఛ ఆటో పరిధి లో ఉండే 600 గృహాలకు 4 సిబ్బందిని నియమించి వారి విధులు నిర్వహించు కుంటూ స్వచ్ఛ ఆటో కు చెత్తను అందజేస్తున్నారా? లేదో చూసుకోవాలని ప్రజలు తడి పొడి చెత్త ను వేరు గా అందించేలా చూడాలని బిల్డింగ్ అనుమతులు మంజూరు చేసే క్రమం లో సెట్ బ్యాక్ నిబంధనలు పాటిస్తున్నారా లేదో పరిశీలించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.స్మార్ట్ గార్బేజి వర్నరబుల్ పాయింట్స్ లేకుండా ప్రతి ఇంటి నుండి చెత్త ను విధి గా సేకరించాలని కమిషనర్ అన్నారు. అనంతరం పోతన నగర్ లోగల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను సందర్శించి స్వచ్ఛ ఆటోల పనితీరు కంటైనర్ ల పని విధానం ను అడిగి తెలుసుకొని కొత్త గా ఏర్పాటు చేయబోయే బయో కంపోస్ట్ షెడ్ ను కమిషనర్ ఈ సందర్భం గా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సిపి ఖలీల్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఏ ఈ హబీబ్ టిపిబిఓ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల్లో దేశభక్తి, స్ఫూర్తిని కలిగించే గేయం"వందేమాతరం "

**•స్వాతంత్ర సమరయోధుల రణ నినాదం వందేమాతరం...**
**• బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**







**హుజురాబాద్,నవంబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కోసం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకల ను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందేమాతరం గేయాలపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి, దేశభక్తి నీ రగిల్చిందన్నారు. అలాంటి గొప్పనైన వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు. ఈనెల నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండలాల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి, వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగుతున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి సైతం పాలుపంచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు తూర్పాటి రాజు రాముల కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు బిజెపి సీనియర్ నాయకులు రాజిరెడ్డి తిప్పబత్తిని రాజు యాంసాని శశిధర్ అంకతి వాసు కొలిపాక శ్రీనివాస్ నల్ల సుమన్ పోతుల సంజీవ్ గంట సంపత్ వోడ్నాల చంద్రిక మోతె తిరుపతి అడ్వకేట్ భూమిరెడ్డి అమరేందర్ రెడ్డి గూడూరు సత్యనారాయణ రెడ్డి రవీందర్ రెడ్డి నాంపల్లి సుమన్ పుల్లూరి శ్రీకాంత్ మోడేపు వినయ్ పారుపల్లి కొండల్ రెడ్డి మునిగంటి నాగరాజు రాజేష్ కన్నా దేవేంద్ర పల్లె వీరయ్య భాస్కర్ యాదవ్ మర్రి రవీందర్ ముప్పు మహేష్ ప్రవీణ్ రెడ్డి చైతన్య రెడ్డి పున్నం చందర్ పవన్ కొడిమ్యాల కొలిపాక వెంకటేష్ ఆవుల సదయ్య బోరగాల అజయ్ పంజాల లక్ష్మి మండల సాయిబాబా నాగరాజు సబ్బని తిరుపతి గుర్రం సంతోష్ సాల్ మోహన్ గొట్టే రవి తూర్పాటి రాజశకర్ యాళ్ల రాజిరెడ్డి ఉమాశంకర్ విజయ్ పర్థం అనిల్ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు యువత వివిధ సంఘ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎంజీఎంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**హన్మకొండ,నవంబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ నిధుల వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ డీఎస్పీ ఆధ్వర్యం లో గురువారం ప్రత్యేక టీమ్ ఎంజీఎం చేరుకొని రికార్డులను పరిశీలించారు. ఎంజీఎం ఆసుపత్రిలో 2021 నుంచి 2024 వరకు ఆరోగ్యశ్రీ ద్వారా చేసిన ఆపరేషన్లు వచ్చిన నిధుల వివరాలను రికార్డుల ఆధారంగా పరిశీలించారు. ఈ నిధులు అవసరమైన పనులకు కాకుండా అనవసరమైన పనులకు వెచ్చించినట్లు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తనిఖీలను చేపట్టారు. ఈ నాలుగేళ్ల కాలంలో ఎంజీఎం ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కి సంబంధించి 30 కోట్లకు పైగా నిధులు ఆసుపత్రికి వచ్చాయి. ప్రతిరోజు ఈ పథకం కింద ఆసుపత్రిలో ఆపరేషన్లు చేస్తున్నారు. వీరికి సంబంధించిన నిధులు ఆసుపత్రి అభివృద్ధి కోసమే చేస్తారు. ఆపరేషన్ చేసిన వైద్యులకు ఫీజు కింద కొంత మొత్తం చెల్లిస్తారు. నిధుల ఖర్చు విషయంలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదు రావడంతో విజిలెన్స్ డిఎస్పి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీల ను చేశారు. సుమారు రెండు గంటల పాటు తమ తనిఖీలను నిర్వహించి అవసరమైన వివరాలు, రికార్డులను పరిశీలించి సంబంధించిన పత్రాలను తీసుకువెళ్లారు. మిగతా వివరాలను అడిగినప్పుడు పంపించాలని వైద్యులను కోరినట్లు తెలిసింది. ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కి సంబంధించిన నిధుల వ్యవహారంపై విజిలెన్స్ టీమ్ వచ్చి పరిశీలించి వెళ్లారని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్రారెడ్డి తెలిపారు. ఇవన్నీ రొటీన్ గా జరిగే తనిఖీలేనని ఆయన తెలిపారు.

# తెలంగాణ పెరిక కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా యర్రంశెట్టి ముత్తయ్య

**గౌరవ అధ్యక్షులుగా లక్కర్సు ప్రభాకర్ వర్మ**






**హైదరాబాద్,నవంబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** పెరికకుల (పురగిరి క్షత్రియ) సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యర్రంశెట్టి ముత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ కుతుబుల్లాపూర్ లో బుధ, గురువారం రెండు రోజుల పాటు జరిగిన తెలంగాణ రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో ఆర్డినేటర్లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులు, కుల పెద్దల సమక్షంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా లక్కర్స్ ప్రభాకర్ వర్మ, అసోసియేట్ అధ్యక్షులుగా ఆక రాధాకృష్ణ, సాగాని హరికృష్ణ లను, ముఖ్య సలహాదారులుగా రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, సీనియర్ నాయకులు చింతం లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన యర్రంశెట్టి ముత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పెరిక పెద్దలు ఎంతో నమ్మకంతో నన్ను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కుల పెద్దలు సూచించిన విధంగా పెరిక కుల ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి శక్తికి మించి కృషి చేస్తానని అన్నారు. పెరిక కుల ప్రజలను సామాజికంగా ఆర్థికంగా, వ్యాపారపరంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించి ప్రభుత్వం, కుల పెద్దల సహకారంతో అమలు చేస్తానని అన్నారు. శ్రమలో, ఉత్పత్తిలో కీలకపాత్ర పోషించే పెరిక కుల ప్రజలు రాజకీయాల్లో కూడా స్వయం కృషితో ఎదుగుతున్నారని, విద్య, ఉద్యోగాల్లో కూడా అత్యున్నత స్థాయికి ఎదుగుతున్నారని, కుల సంఘం నుండి సహకారం, ప్రోత్సాహం అందిస్తే మరింత అభివృద్ధి చెందుతారని అన్నారు. బి.సి ఉద్యమ శకం నడుస్తున్న నేటి రోజుల్లో పెరిక కుల ప్రజలను బి.సి ఉద్యమాల్లో ప్రత్యేక స్థానం కల్పించే దిశగా ముందుకు సాగుదామని అన్నారు. గతంలో సంఘానికి నాయకత్వం వహించిన వారు ఒంటెద్దు పోకడలతో సంఘాన్ని భ్రష్టు పట్టించారని, వ్యక్తిగత ప్రతిష్ట కోసం పాకులాడి సంఘాన్ని, కుల ప్రజలను అభివృద్ధిని మరిచారని, ప్రశ్నించిన వారిని పక్కకు నెట్టి ఆధిపత్యంతో సంఘాన్ని, సంఘ ఆస్తులను కైవసం చేసుకొని కుల ప్రజలకు నష్టం చేస్తున్నారని అన్నారు. పెరిక కులం అంటే ఒక్క హైదరాబాద్ లోనే లేదని, ఒక్క హైదరాబాద్ లోనే భవనాలు కట్టడంలో ఆంతర్యం ఏమిటని? హైదరాబాద్ నగరంలో ఉన్న సంపన్న పెరిక కులస్తులు కూటమిగా ఏర్పడి రాష్ట్ర సంఘాన్ని కైవసం చేసుకున్న విషయం రాష్ట్రంలోని పెరిక కులస్తులు గమనించారని, అందుకే ప్రజాస్వామ్యబద్ధంగా కొత్త సంఘాన్ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. కొత్తగా ఎన్నుకోబడిన సంఘం 33 జిల్లాల్లో పెరిక కుల ఆత్మగౌరవ సంఘాలు నిర్మించి అందులో హాస్టళ్లను నిర్వహించి అందులో రాజకీయ, విద్య శిక్షణలు ఇస్తామని అన్నారు. అప్రజాస్వామిక కమిటి వైదొలగాలి రాష్ట్ర, జిల్లా సంఘాలకు ఉన్న ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఇటీవల ఎన్నుకోబడిన రాష్ట్ర కమిటి వెంటనే రాజీనామా చేసి వైదొలగాలని కొత్తగా ఎన్నుకోబడిన కమిటి తీర్మానం చేశారని ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా నడపాల్సిన కుల సంఘాన్ని రాజకీయ పార్టీలకు తాకట్టు పెడుతున్నారని, గత పార్లమెంటు ఎన్నికల నుండే పెరిక కుల రాష్ట్ర సంఘాన్ని రాజకీయ పార్టీకి తాకట్టు పెట్టీ వాళ్ల ఇష్టానుతీరుగా ప్రవర్తిస్తూ కులానికి చెడ్డ పేరు తెస్తున్నారని అన్నారు. ఒక రాజకీయ పార్టీకి కొమ్ముకాయడం వల్ల రాష్ట్ర పెరిక కుల ప్రజలకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. కుల సంఘంలో ఏనాడు పనిచేయని వారు ఏకంగా పెరిక సంఘం రాష్ట్ర నాయకులుగా ఎన్నుకున్నామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. అప్రజాస్వామికంగా నియమించబడిన కమిటికి రాష్ట్రంలోని కులస్తులు, ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు, ఇతర సామాజిక సంఘాలు ఎవరూ గుర్తించకూడదని, సహకరించకూడదని తెలిపారు.కొత్తగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు యర్రం శెట్టి ముత్తయ్య, వారి కమిటీకి కుల పెద్దలు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, బొలిశెట్టి రంగారావు, బరుపటి ప్రసాద్, అంకతి ఉమా మహేశ్వర్ రావు, గజ్జెల వెంకన్న, పూజారి వెంకటేశ్వర్లు, చిడెమ్ మోహన్ రావు, బొలుగొట్టు శ్రీనివాస్, కానిగంటి శ్రీనివాస్, డాక్టర్ కౌలయ్య, బోడకుంట్ల సుధాకర్, గంపా నాగరాజు, ధనేకుల కృష్ణ, నట్టే మోహన్ రావు, అంకతి వెంకటరమణ, దిడ్డి మోహన్ రావు, శ్రీరామ్ వీరయ్య, దిడ్డి నరేందర్, సందెసాని నరేష్, శ్రీధర్ల జగదీష్, అప్పని సతీష్, సైదులు అభినందనలు తెలిపారు.

# దాడికి పాల్పడిన విద్యార్థి సంఘాల లీడర్ల అరెస్టు

**- ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్**

**హన్మకొండ,నవంబర్13(పీసీడబ్ల్యూ న్యూస్):** బుధవారం కుమార్ పల్లిలోని డిజి స్మైల్ స్కూల్ కరెస్పాండెంట్ పై తమ మహాసభలకు చందా డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడి అతని పై దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజయ్ మరియు కార్యదర్శి మహేష్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినారని సిఐ తెలిపారు.



# మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో దెబ్బతిన్న రైతులకు పంట నష్టం వెంటనే ఇవ్వాలి

**• కలెక్టర్ స్పందించి పంట నష్ట పరిహార సర్వేను పొడిగించాలి • నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**ఖానాపూర్ నవంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వ అసమర్థత పాలనపై ఖానాపురం మండలంలోనీ అశోక్ నగర్ గ్రామంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన మోంథా తుఫాన్ వల్ల వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.వరంగల్ జిల్లాలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న పత్తి పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయని, రైతుకు తీవ్ర నిరాశ కలిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో ఒక్క రైతును పరామర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు. పర్యటన పూర్తిగా కాలక్షేపమే తప్ప రైతులకు, ఇండ్లు మునిగిన వారికి ఒరిగింది ఏమీలేదని మండిపడ్డారు. పంటనష్టం పై వ్యవసాయ శాఖ అధికారుల సర్వే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల సూచన మేరకే నడుస్తుందని ఇది అధికారులకు మంచి పద్ధతి హెచ్చరించారు. పార్టీలు మారితేనే పంట నష్ట సర్వేలో పేరు వస్తుందంటూ చిల్లర మాటలు మాట్లాడుతున్న అధికార పార్టీ నాయకును హెచ్చరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే నీవు ఆనాడు ఎమ్మెల్యేగా ఉండి రైతులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఆనాడు రైతుల నష్టాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని తీసుకువచ్చి రైతులకు అండగా నిలబడ్డ చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయాల్లో ఎలాంటి రాజకీయాలు లేకుండా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలకు అప్పజెప్పామని అన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లో 50 వేల ఎకరాల్లో తుఫాన్ వల్ల నష్టం వాటిల్లితే వ్యవసాయ అధికారులు కేవలం పదివేల ఎకరాల్లో నష్టం జరిగిందని రిపోర్టు ఇవ్వడం ఎంతవరకు సమంజసం. దీనిపై అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు పంట నష్టపరిహారం అందించండనీ బిఆర్ఎస్ పక్షాన పోరాడుతుంటే. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇదేనా ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే తీరు అని అన్నారు.రైతులకు అందించే పంట నష్టపరిహారం ముఖ్యమంత్రి ఇంట్లో నుండి ఇస్తున్నారా లేక అధికార పార్టీ నాయకుల ఇండ్ల నుండి ఇస్తున్నారా.. అని విమర్శించారు.రైతులు పండించిన పంటలు ఒక దిక్కు యూరియా కొరతతో సగం నష్టం వాటిలతో నేడు తుఫాను వల్ల ఉన్న పంటలు పూర్తిగా సర్వనాశనం అయ్యాయని అన్నారు. పంట మొదలు అయినప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల గణాంకాల ప్రకారం పంటలు పూర్తిగా దిగుబడి తగ్గి రైతుకు నష్టం వాటిలిందని అన్నారు. దుబాయ్ శాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ గారు స్పందించి అధికార పక్షానికి ఏకపక్షంగా సాగుతున్న సర్వేలను రద్దు చేయాలని గ్రామ సభల ద్వారా సర్వేలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ కు మండలంలోని ఓ గ్రామంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీకి కొనుగోలు సంబంధించిన అన్ని అనుమతులు ఇచ్చి దాన్ని ఎందుకు రద్దు చేశారో కలెక్టర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు లేని సంఘాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారని కొనుగోలు కేంద్రాల అనుమతులు ఇచ్చి తరుగు పేరుతో రైతు దగ్గర ధాన్యం దోచుకుని స్థానిక ఎమ్మెల్యే, మిల్లర్లు, కాంగ్రెస్ లీడర్లు వాటాలు పంచుకుంటున్నారని మండిపడ్డారు. బోనస్ కాస్త బోగస్ అయిందని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ అందించకుండా బక్వాస్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. గత సీజన్ పండించిన పంటలకే ఇంతవరకు బోనస్ ఇవ్వని ప్రభుత్వం మళ్లీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి వస్తున్న వారికి సిగ్గు ఉండాలని విమర్శించారు. వర్షాల వల్ల పత్తి మొక్కజొన్న వరి రైతులు పూర్తిగా నష్టపోయారని చిల్లర రాజకీయాలు చేయకుండా నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సుమారు 60 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి రైతులకు నష్టపరిహారం రూపంలో అందించానని గుర్తు చేశారు. ఖానాపురంలో కొన్ని సెంటర్లలో మిల్లర్లు, అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు కుమ్మక్కై పొలాలు లేని వ్యక్తుల పేర్ల మీద వడ్లు పెట్టి ప్రభుత్వం, సివిల్ సప్లై ద్వారా కోట్ల రూపాయలు దండుకున్నారని దీనిపై త్వరలో నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తెలిపారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులందరూ రైతు వేదికలో తమ పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్స్, తమ పొలాలకు సంబంధించిన పత్రాలు ఇవ్వాలని రైతులకు సూచించారు. అధికారులు నష్టపరిహారం వివరాలు తీసుకొని పక్షంలో తమ గ్రామాల్లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను సంప్రదించాలని.. ఎక్కడికక్కడ రైతు వేదికల ముందు రైతులతో కలిసి ధర్నా చేయడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య ఒడిసిమ్స్ ఛైర్మెన్ గుగులోత్ రామ స్వామి నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎంపీపి ప్రకాష్ రావు,మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు,మాజీ ఎంపిటిసి లు,మాజీ సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు , యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టు రన్‌వే విస్తరణకు సంబంధించి భూసేకరణ పరిశీలన

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఎయిర్పోర్ట్ భూసేకరణలో జాప్యం జరగకూడదు
- చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి



**హన్మకొండ,నవంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** ఓరుగల్లు ప్రజల విమానాశ్రయం కల త్వరలోనే నెరవేర బోతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. గురువారం ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలసి మామునూర్ ఎయిర్ రన్ వే విస్తరణ పనులు పరిశీలించారు. సమర్ధ నిర్వహణకు ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నక్కలపల్లి చెరువు, గాడిపల్లి చెరువు లతో పాటు ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే రోడ్లను సందర్శించి పరిశీలించారు. ప్రస్తుత వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకొని ఎయిర్పోర్ట్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సంబంధించి మామునూరు ఎయిర్పోర్ట్. భూ సేకరణకు సంబంధించి న పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అధికారులు మ్యాప్ ద్వారా రన్ వే విస్తరణ పనులను ఎంపీ కి వివరించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో విమనాశ్రయం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మామునూరులో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రణాళిక రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల సేవలతో పాటు కార్గో సేవలను సైతం అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్‌ను రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పక్కనే ఉన్నందున ఎయిర్ పోర్ట్ సర్వీసులు ప్రారంభమైతే వరంగల్ ప్రగతి లో దూసుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఈ ఈ రాజేందర్, ఇరిగేషన్ డీఈ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్ అహ్మద్, ఏఈ రాజశేఖర్, సర్వేయర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి నూతన తహసిల్దార్‌గా పి. కిరణ్ కుమార్



**హన్మకొండ,నవంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం తహసిల్దార్ కార్యాలయం లో బుధవారం నూతన తహసిల్దార్ గా పి. కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం మండల యం జె ఎఫ్ కమిటీ రాజారాపు బిక్షపతి, సందేల రాజు, రామంచ మధుకర్, కోడెపాక శ్రీకాంత్, తదితరులు కలిసి శాలువాతో సన్మానించి సత్కరించారు.

# టీసీఏ జిల్లా ఉపాధ్యక్షులుగా నరేష్ మోహన్ నాయుడు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు కోశాధికారిగా వీర్ల రవి యాదవ్, సహాయ కార్యదర్శి గా రాజీవ్ రాజ్ లను నియమించినట్టు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మం నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా బాడీని అధ్యక్షులు కూరపాటి ప్రదీప్ కుమార్ ప్రకటించారు. టీసీఏ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నరేష్ మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నన్ను నమ్మి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రతిభ కలిగిన క్రీడాకారులకే ప్రాధాన్యతనిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతానని, అదేవిధంగా జిల్లా కమిటీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటానని నరేష్ మోహన్ నాయుడు తెలిపారు.

# మృతురాలు మర్రి ఐలమ్మ కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం

### అందచేసిన కసరబోయిన లింగయ్య యాదవ్



**యాదాద్రి నవంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన మర్రి గణేష్ నిరుపేద కుటుంబం కావున వారి యొక్క తల్లి మర్రి ఐలమ్మ నిన్న రాత్రి మరణించినారు.మృతురాలి కుటుంబానికి యాదవ సంఘం అధ్యక్షులు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి మాజీ డైరెక్టర్ కసర బోయిన లింగయ్య యాదవ్ రూ10.000/- రూపాయలు ఆర్థిక సాయం అందచేసినారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోయిలపాక చెమ్మయ్య,మాజీ యాదవ సంఘం అధ్యక్షులు మరియు అరూర్ సహకార బ్యాంకు డైరెక్టర్ ఆవుల స్వామి,మాజీ వార్డు మెంబర్ ఇరటి అర్జున్,కసిరి బోయిన అంజయ్య,మర్రి అంజయ్య,పాక నరసింహ,కసర బోయిన చిన్న నరసింహ, జీనుకాల సాలయ్య,జింకల స్వామి,జింకల మల్లేశం,ఆవుల అంజయ్య,యాట రమేష్, తదిత్తులు పాల్గొన్నారు.

# ప్రతిభగల క్రీడాకారుల గుర్తింపు తగిన ప్రాధాన్యత

### తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, వీరేష్ గౌడ్

### గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసిఏ ప్రధాన లక్ష్యం

### తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్

### హెచ్సీఏ అక్రమాల పుట్ట

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టిసిఏ బాధ్యులు





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతిభగల క్రీడాకారులకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ తగిన గుర్తింపు, ప్రాధాన్యతను కల్పిస్తుందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, వీరేష్ గౌడ్ లు అన్నారు. ఖమ్మంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఏ) ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కు ముందస్తుగా ఐదు జోన్లలో ఒక్కో జోన్ నుంచి ఐదు జట్లను ఎంపిక చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి ఆయా జోన్లలో ఓపెన్ సెలక్షన్స్ జరుగుతాయని టిసిఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, వీరేష్ గౌడ్ తెలిపారు. ఈస్ట్ జోన్ పరిధిలోకి వచ్చే ఖమ్మం, భద్రాది కొత్తగూడెం, సూర్యాపేట, కోదాడ, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, ములుగు, పరకాల, హన్మకొండ, స్టేషన్ ఘన్పూర్ జిల్లాల నుండి ఆరు క్రికెట్ జట్లను సెలక్షన్ చేసి ఫైనల్ టోర్నమెంట్ కు పంపిస్తామన్నారు. నవంబర్ 18వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటల నుండి ఓపెన్ సెలక్షన్ నిర్వహిస్తామని తెలిపారు. క్రికెట్ పోటీల్లో సెలక్షన్ కు వచ్చే అభ్యర్థులు పుట్టిన తేదీతో ఉన్న ఆధార్ కార్డు, పుట్టిన తేదీని ధ్రువీకరించే పాన్ కార్డు, పదో తరగతి మెమోలలో ఏదో ఒకటి తీసుకొని రావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు. తెలంగాణ గోల్డ్ కప్ కు సంబంధించి ఫైనల్ షెడ్యూల్ నవంబర్ చివరివారంలో విడుదల చేస్తామని తెలిపారు. ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ సెంట్రల్ జోన్లు కలుపుకొని మొత్తం ఐదు జోన్లలో ఒక్కోజోన్ తరఫున ఆరు జట్లను ఎంపిక చేసి మొత్తం 30 జట్లతో కలిపి గోల్డ్ కప్ టోర్నమెంట్ కు ఆడేలా ఎంపిక చేస్తున్నామన్నారు. క్రికెట్ సెలక్షన్ కు వచ్చేవారు వచ్చేవారు ఏమైనా సందేహాలు ఉంటే 9848882551, 7989134190 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈస్ట్ జోన్ తరఫున ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ జట్టు ఎంపికకు సంబంధించి ఆసక్తి ఉన్నవారు నేరుగా ఓపెన్ సెలక్షన్ లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

**గ్రామీణ ప్రాంత క్రికెటర్లకు పెద్దపీట టిసిఏ లక్ష్యం**

2025 తెలంగాణ గోల్డ్ కప్ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు, అన్ని మండలాలను కలుపుకొని ఒక రూరల్ క్రికెట్ ని డెవలప్ చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025 ను నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. కానీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గతంలో దుర్వినియోగానికి పాల్పడి చేసిన తప్పులన్నీ రుజువై ప్రస్తుతం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అందరూ కూడా జైల్లో ఉన్నారని వారు తెలిపారు. హెచ్.సి.ఏ చేసిన అవినీతి మనందరికీ తెలిసిందేనని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఒక కొత్త ఫామ్ తీసుకుని నిజాయితీగా, నిక్కచ్చిగా పనిచేద్దామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో, ప్రతి జిల్లాలో క్రికెట్ ని అభివృద్ధి చేయాలనేది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు. తెలంగాణ గోల్డ్ కప్ నవంబర్ చివరి వారం నుంచి డిసెంబర్ వరకు ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా క్రికెటర్లను హెచ్.సి.ఏ అశ్రద్ధచేసి మొండి చేయి చూపిందన్నారు. దీనివలన గత 30,35 సంవత్సరాలుగా జిల్లా క్రికెట్ దుస్థితి అత్యంత దారుణమన్నారు. ఇందులో చాలామంది క్రికెట్ కోసం వాళ్ళ జీవితాల్ని కూడా త్యాగం చేసి అటు, ఇటు గాని పరిస్థితిలో ఉన్నారన్నారు. టాలెంట్ ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ లో తమ ప్రతిభను బయటకు తీసుకురావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు. ఖమ్మం జిల్లా క్రికెట్ కి ఒక మంచి పేరు తీసుకురావాలనే ఒకేఒక్క ఉద్దేశంతో ఒక మంచి కమిటీని ఫామ్ చేయడం జరిగిందన్నారు. ఇంతకుముందు ఎప్పుడు లేనివిధంగా ఈ సెలక్షన్స్ జరగబోతున్నాయని తెలిపారు.

**హెచ్.సి.ఏ అక్రమాల పుట్ట : నరాల నరేష్ మోహన్ నాయుడు**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సి.ఏ) క్రికెటర్ల పాలిట శాపంగా మారిందని, ఎన్నో ఆశలతో క్రికెట్ కోసం త్యాగం చేసిన వారికి తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు పోటీగా వచ్చిన వ్యవస్థ కాదన్నారు. 1986లోనే పాలవాయి గోవర్ధన్ రెడ్డి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ను స్థాపించడం జరిగిందని నరేష్ మోహన్ తెలిపారు. 2014లో బీసీసీఐ ఆమోదంతో ఇది ముందుకెళ్తుందన్నారు. క్రికెట్ క్రీడాకారులకు హెచ్.సి.ఏ చేసిన అన్యాయాలు, అక్రమాలు, అరాచకాలను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ గ్రామీణ క్రీడాభివృద్ధికోసం ప్రతి జిల్లాలో కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా సెలక్షన్స్ చేయాలనే ఒక ఉద్దేశాన్ని ముందుకు తీసుకువచ్చినట్టు వారు తెలిపారు. ప్రతి సంవత్సరం వచ్చినటువంటి 30 లక్షల రూపాయల్లో సదుపాయాలు కాకుండా ఈ డబ్బులు దుర్వినియోగం చేసి ఎంతో మంది క్రీడాకారుల భవిష్యత్తుని నాశనం చేసిన ఘనత ఖమ్మం జిల్లా సెక్రటరీకి దక్కుతుందన్నారు. తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ కోశాధికారి వీర్ల రవికుమార్, ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, జాయింట్ సెక్రెటరీ వీడిఐ రాజీవ్ రాజ్, క్రికెటర్లు ఎండి ఇర్షాద్, రాజశేఖర్, వెంకట్, ఫణి, ఖయ్యూం, రాధిక తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి





### వరంగల్ సిసిఐ కేంద్ర ప్రాంతీయ కార్యాలయం వద్ద నవంబర్ 14 రైతులు ధర్నాను జయప్రదం చేయండి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు

**తల్లాడ నవంబర్ 13( పిసిడబ్ల్యూ న్యూస్) :**అధిక వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటను నాణ్యత ప్రమాణాలు సడలించి మద్దతు ధరకు రైతుల నుంచి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 14 కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) వరంగల్ కేంద్ర ప్రాంతీయ కార్యాలయం వద్ద రైతుల ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు అన్నారు.గురువారం తల్లాడ మండల కేంద్రము లో ఉన్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా పలు విషయాలు రైతు సంఘానికి రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ప్రారంభించి 20 రోజులైనా నేటికీ 1500 క్వింటాల్ పత్తిని మాత్రమే కొనుగోలు చేశారని ఈ కొనుగోలు కేంద్రం పరిధిలో సుమారు 6 నుంచి 8 మండలాలు రైతులు పత్తిని తీసుకొస్తున్నారని నిబంధనల పేరుతో రిజెక్ట్ చేస్తున్నారు. గత్యంతరం లేని రైతులు పత్తిని నాలుగు నుండి ఐదు వేల వరకు దళారులకు రైతులు అమ్ము కోవాల్సిన పరిస్థితి వస్తుందని నిబంధనలను సడలించి పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు .ఎకరానికి 12 క్వింటాల్ పత్తిని కొనుగోలు చేయాలని తేమ శాతాన్ని సడలించాలని కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులనుంచి ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ సంవత్సరం పత్తి కొనుగోలు చేయాలని అమెరికా నుంచి పత్తి దిగుమతులను ప్రోత్సహించటం వలన దేశీయ పత్తి రైతులు మద్దతు ధర లభించక నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ఈనెల 26న కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వ్యతిరేక విధానాలపై తల్లాడ లో జరిగే నిరసన ప్రదర్శనలో రైతులందరూ పాల్గొనడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు తెలియజేయాలని నవంబర్ 14వ తేదీన సిసిఐ రీజనల్ ఆఫీసు వరంగల్ ముందు జరిగే ధర్నాను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. నిబంధనలు సడలించే వరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే పోరాటాన్ని రైతులందరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు నల్లమోతు మోహన్ రావు, మాజీ ఉప సర్పంచ్ అయినాల రామలింగేశ్వరరావు, పుల్లి కృష్ణయ్య, గుంటుపల్లి వెంకటయ్య ,చల్లా నాగేశ్వరరావు పేరసాని వెంకటయ్య, కుప్పాల నాగేశ్వరరావు, దగ్గుల నారాయణరెడ్డి, బెల్లంకొండ వీర సైదులు, దుగ్గిదేవర మురళీకృష్ణ మూలగుండ్ల నాగేశ్వరరావు వేల్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కల్లూరులో అక్రమ ఇసుక రవాణా

**● ఎపికి చెందిన టిప్పర్ సీజ్**

**కల్లూరు, నవంబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా కల్లూరులో గురువారం ఉదయం సుమారు 07:30 గంటలకు స్థానికుల సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎటువంటి అనుమతి లేకుండా కల్లూరు పట్టణంలో అక్రమంగా ఇసుక లోడుతో వచ్చిన ఎపి-39-డబ్ల్యుఎఫ్-0005 అను నెంబర్ గల ట్రిప్పర్ ను సీజ్ చేసినట్లు ఎస్ఐ డి హరిత తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కు చెందిన డ్రైవర్ కుమ్మకూరి రవీంద్ర టిప్పర్ యజమాని వడ్లమూడి శివకృష్ణ , మధ్యవర్తులు(ఇసుక కమీషన్ ఏజెంట్) తల్లాడ మండలం ముద్దునూరుకు చెందిన ఇనుపనూరి కమలాకర్ రావు, ఖమ్మంపాటి లక్ష్మణరావులను అదుపులోకి తీసుకుని విచారించగా ఎపిలో పర్మిషన్ తీసుకున్న ఇసుక టిప్పర్ ఎపిలో అమ్మితే టన్నుకు కేవలం 600/-రూపాయలు మాత్రమే వస్తున్నాయని, ఆంధ్రా బార్డర్లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని కల్లూరుకు తీసుకొని పొమ్మని, అక్కడ అయితే టన్నుకి 1100-1500 రూపాయలు వస్తాయి అని కల్లూరుకు వచ్చామని చెప్పగానే అనుమతిలేకుండా తెలంగాణ లోకి ప్రవేశించడం నేరమని, అట్టి ట్రిప్పర్ లారీ ఎపి-39-డబ్ల్యుఎఫ్-0005 ని సుమారు 33 టన్నులు ఇసుకతో సహా సీజ్ చేసినారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం...

**● ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**● ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు**



**కల్లూరు నవంబర్13 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యవసాయ చేనేత సహకార శాఖ మాత్యులు రైతు భగీరథుడు ఆపద్బాంధవుడు తుమ్మల నాగేశ్వరావు జన్మదినము పురస్కరించుకొని కల్లూరు పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నేత పసుమర్తి చందర్ రావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15 శనివారం టిటిడి కళ్యాణ మండపం మెయిన్ రోడ్డు నందు తిరువూరు శంకర్ నేత్ర వైద్యాలయం వారిచే ఏర్పాటు చేయబడుతున్న ఈ శిబిరం కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల కంటి జబ్బులకు ఉచితంగా వైద్యం చేసి మందులు ఉచితంగా ఇవ్వబడతాయని అవసరమైన వారికి రెండు వేల రూపాయలకే కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని పరీక్షలు చేసుకున్నవారికి కళ్ళజోడు అవసరం అయితే నాలుగు వందల రూపాయలకే వారికి అందించడం జరుగుతుందని చెప్పారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శిబిరం నిర్వహించబడుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల నుండి కంటి బాధితులను శిబిరముకు తీసుకురావాలని నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పసుమర్తి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర





**కల్లూరు నవంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణ ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు పసుమర్తి రాంబాబు మాతృమూర్తి సుభద్రమ్మ ఇటీవల వయో భారంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం వారి నివాస గృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పసుమర్తి సుభద్రమ్మ చిత్రపటానికి పూలతో నివాళులర్పించినారు. పసుమర్తి రాంబాబు, సోదరుడు శ్రీనివాసరావులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్కినేని రఘు, పేడకంటి రామకృష్ణ, పెద్దబో యిన మల్లేశ్వరరావు, మేకల కృష్ణ, కొరకొప్పు ప్రసాద్, చారుగుండ్ల కిరణ్, సందీప్, ఇస్మాయిల్, ఉబ్బన వెంకటరత్నం, పొట్రూ కిరణ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కట్ట అర్లప్ప బానోత్ కృష్ణ ,దార్ల. నరసింహారావు, సామెల్,టైలర్ ప్రసాద్, మౌర్య,టైలర్ జానీ తదితరులు పాల్గొన్నారు

# స్కూలు విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ



**షాద్ నగర్, నవంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా వెల్జాల్ ఉన్నత పాఠశాలలో ఉచిత నోట్స్ బుక్స్ పంపిణీ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గందె సురేష్ మాట్లాడుతూ గురువులు బోధించిన విద్యను శ్రద్ధగా వింటూ ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు, అలాగే వెల్జాల్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ను దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీ చైర్మన్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, మండల మాజీ అధ్యక్షులు అన్మరి మురళి మండల మాజీ అధ్యక్షులు ఎల్కుర్తి జగదీశ్వర్, సామాజిక కార్యకర్త, నీల రవీందర్,కార్యవర్గ సభ్యులు కరుణాకర్, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వెల్జాల్ గ్రామం మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కున శ్రీనివాస్, శివ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే సమస్యలకు పరిష్కారం

**- అధికారులకు మంత్రి ఆదేశాలు**

**వీరభద్రుని సన్నిధిలో ప్రత్యేక పూజలు...మంత్రి పొంగులేటి**







**కల్లూరు నవంబర్13 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురం గ్రామములోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ స్వగ్రామంలో ఐదు మండలాల అధికారులతో ఇంటి ఆవరణలో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై సుమారు రెండు గంటలకు పాటు నియోజకవర్గం నుండి విచ్చేసిన ప్రజా సమస్యలను ఆరుబయట అరుగుపై కూర్చొని వారి కష్టాలను తెలుసుకొని వారి నుంచి వచ్చిన వినతి పత్రాలను సమీక్షించి ప్రజా సమస్యలపై ఆయా శాఖ అధికారులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖ మంత్రి కావడంతో నియోజకవర్గ పరిధిలో అనేకమంది భూ సమస్యలతో రావడం జరిగింది. వెంటనే స్పందించిన మంత్రి అయా తాసిల్దార్లకు వెంటనే సమస్యలు పరిష్కరించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మంత్రి పొంగిలేటిని శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎన్ఎస్పీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వీరభద్ర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ వీరభద్ర స్వామి అనుగ్రహం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కోరుకున్నారు. అనంతరం కొత్త నారాయణపురం గ్రామంలో కిక్కిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, పద్మ లక్ష్మి దంపతులు నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వమేనని బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, అభివృద్ధి పథకాలు పేదల ముంగిట ఉంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,ఏఎంసీ చైర్మన్ బాగం నీరజా ప్రభాకర్ చౌదరి, టెలికం బోర్డ్ సభ్యులు యాస వెంకటేశ్వరావు,అన్విరెడ్డీ, తక్కెళ్ళ దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మోహన్,గుగులోత్ ప్రసాద్, మట్టూరి జనార్ధన్,యసా శ్రీకాంత్, కాటేపల్లి కిరణ్ కుమార్, చందు,ఉబ్బన రాంబాబు,నియోజకవర్గ ఐదు మండలాల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# కార్తీక మహాదీపోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జేఈవో



**తిరుపతి నవంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో నేడు టీటీడీ నిర్వహించనున్న కార్తీక మహాదీపోత్సవం ఏర్పాట్లను జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, తిరుపతిలో నిర్వహించే దీపోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ఎస్వీబీసీ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తుందన్నారు. సాయంత్రం 5.30 గంటలకు వేద స్వస్తితో దీపోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీప ప్రశస్తి, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మీ పూజ, దీప లక్ష్మి నృత్యరూపకం, గోవిందనామాలు, చివరగా కుంభ హారతితో రాత్రి 8.30 గంటలకు ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, ఎస్వీబీసీ సీఈవో డి.ఫణికుమార్ నాయుడు, ఎస్ఇ మనోహరం, విజివో గిరిధర్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి



**తిరుమల నవంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):-** నేటి గురువారం ఉదయం రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3 లక్షల గృహాలకు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆ గృహవాసులందరినీ భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పెట్టుబడులు సమకూర్చడం, ప్రతి ఒక్కరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం, ప్రతి ఇంటి నుండి ఒక్క పారిశ్రామిక వేత్తను తయారు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి, మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వీరందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యాబోధనను పరిశీలించిన ఎంపీడీవో మల్ రెడ్డి

**ఓబులవారిపల్లి నవంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):-** మండల కేంద్రమైన ఓబులవారిపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు అకస్మాత్తుగా స్కూల్లోకి ప్రవేశించి విద్యార్థుల విద్యా అర్హతను విద్యార్థులచే పరిశీలించడం జరిగింది అనంతరం ఎంపీడీవో విజయరావు మాట్లాడుతూ స్కూల్ నందు పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనను సక్రమంగా అందిస్తూ స్కూల్ టైం లో విద్యార్థులకు అన్ని విధాల విద్యను నేర్పించే విధంగా చూడాలని ప్రతి విద్యార్థి విద్యాబోధనలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ప్రైవేట్ స్కూల్లకంటే ముందంజలో ఉండాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో అన్ని విధాల విద్యా బోధనను విద్యార్థులకు నేర్పిస్తూ విద్యార్థులను అన్ని విధాల క్రమశిక్షణ బద్ధంగా చూసుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై మరియు స్కూల్ హెచ్ఎం పై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంబంధించిన అధికారులు స్కూల్ హెచ్ఎం విద్యార్థిని విద్యార్థులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# క్లీన్ అండ్ గ్రీన్ విలేజెస్ పై శిక్షణా తరగతులు: ఎంపీడీవో శంషాద్ బేగం



**జమ్మలమడుగు నవంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మలమడుగు నియోజకవర్గం లోని పెద్దముడియం మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు, వివోఏలకు, సిఆర్పి లకు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈనెల 13, 14 తేదీలలో 2 రోజులు థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే అంశంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పెద్దమోడియం మండల ఎంపీడీవో శంషాద్ బేగం పేర్కొన్నారు ఈ మేరకు మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మండలంలోని ఆయా అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో అన్ని శాఖలలో ఏమైనా సమస్యలుంటే ఈ శిక్షణ తరగతులలో చర్చించుకుని గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల అభివృద్ధి పనులు మెరుగు పరిచేందుకు ప్రణాళికలపై చర్చించుకున్నట్లు తెలిపారు. అలాగే పచ్చదనము పరిశుభ్రతపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మొక్కలను పరిరక్షించాలని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్వచ్ఛమైన గాలి ప్రతి ఒక్కరికి అందేలా పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప నవంబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేయడంలో మంరింత కృషి చేయాలని.. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సభ్యులులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహకార బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. రైతు సంఘాలకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించాలన్నారు. జిల్లాలో డిసిసిబి అనుబంధంగా నడుస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ప్రాజెక్ట్ యొక్క కంప్యూటరైజేషన్, ఎంపీఎఫ్ సి గోడౌన్ల నిర్మాణం, కామన్ సర్వీసు సెంటర్ల నిర్వహణ, పెట్రోల్ ఔట్ లెట్స్ నిర్వహణ, ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రాల (పిఎంబీజే ఏకే)నిర్వహణపై ప్రోత్సాహం తదితర అంశాల్లో జిల్లా సహకార కేంద్రం నిర్వహణ, అభివృద్ధి పురోగతిపై సమీక్షించి జిల్లా కలెక్టర్ పలు సూచనలిచ్చారు. అనంతరం అఖిలభారత సహకార వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డిసిబి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో వెంకట సుబ్బయ్య, డిసిబి సీఈవో రాజామణి, నాబార్డు ఎజిఎం విజయవిహారీ, డీసీవో సుభాషిణి, డిపివో రాజ్యలక్ష్మి, జిల్లా వెటర్నరీ, మార్కెటింగ్, ఆప్కాబ్ అధికారులు, బ్యాంకు అధికారులు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

PCW తెలుగు దినపత్రిక



## విద్యా వ్యవస్థ చచ్చిపోయింది..
# విద్యార్థులారా మేల్కొనండి
### : ఏఐపై ఆర్జీవీ సంచలన ట్వీట్



వివాదాలకు, సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో స్పందించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) విప్లవం నేపథ్యంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ పూర్తిగా “చనిపోయింది” అంటూ ఆయన చేసిన ఓ ట్వీట్ సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. “విద్యార్థులారా మేల్కొండి.. ఏఐ విప్లవం ముందు విద్య చచ్చిపోయింది” అని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రస్తుత విద్యా విధానం పూర్తిగా కాలం చెల్లినదని, దానిపై పునరాలోచించాల్సిన సమయం ఆసన్నమైందని వర్మ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేవలం జ్ఞాపకశక్తిపై ఆధారపడిన చదువులకు ఇక విలువ ఉండదని స్పష్టం చేశారు. “ఒకే ఒక్క క్లిక్‌తో లక్షల కేసులను విశ్లేషించి ఏఐ చికిత్స సూచించగలిగినప్పుడు, విద్యార్థులు పదేళ్ల పాటు విషయాలను గుర్తుపెట్టుకోవడానికి ఎందుకు సమయం వృథా చేయాలి?” అని ఆయన సూటిగా ప్రశ్నించారు. భవిష్యత్ తరాల విద్య పుస్తకాల్లోని సమాచారాన్ని బట్టీ పట్టడం కాదని, ఏఐ పరికరాలను సృజనాత్మకంగా ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవడంలోనే ఉందని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలు, విద్యా బోర్డులు మారే వరకు ఏఐ వేచి చూడదని, మార్పును అందిపుచ్చుకోలేని వ్యవస్థలను అది చెరిపేస్తుందని ఆయన హెచ్చరించారు. పాఠశాలలు సైతం తమ బోధన పద్ధతులను మార్చుకుని, పరీక్షల్లో ఏఐని ఒక సహాయక సాధనంగా అనుమతించాలని సూచించడం గమనార్హం. “ఏఐ మిమ్మల్ని చంపదు, కేవలం పట్టించుకోదు” అని వ్యాఖ్యానించిన వర్మ, “ఏఐని వాడలేని వారు భవిష్యత్తులో ఏఐ చేతనే వాడబడతారు” అంటూ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ప్రస్తుతం ఆర్జీవీ చేసిన ఈ వ్యాఖ్యలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య విస్తృత చర్చకు దారి తీశాయి. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు రావాలనే దానిపై కొత్త ఆలోచనలకు ఈ ట్వీట్ తెరలేపింది.

# పెళ్లికి ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి
### : కాజోల్ సంచలన వ్యాఖ్యలు

సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ వివాహ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. పెళ్లికి కూడా ఓ ‘ఎక్స్‌పైరీ డేట్’ (గడువు తేదీ), ‘రెన్యువల్ ఆప్షన్’ (పునరుద్ధరణ అవకాశం) ఉండాలని ఆమె పేర్కొనడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా 26 ఏళ్లుగా వైవాహిక బంధంలో కొనసాగుతున్న ఆమె ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ట్వింకిల్ ఖన్నా, కాజోల్ కలిసి నిర్వహిస్తున్న ‘టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్’ అనే సెలబ్రిటీ టాక్ షో తాజా ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్వింకిల్ ఖన్నా “వివాహానికి గడువు తేదీ, రెన్యువల్ ఆప్షన్ ఉండాలా?” అని ప్రశ్నించారు. దీనికి విక్కీ, కృతి, ట్వింకిల్ ‘వద్దు’ అని చెబుతూ రెడ్ జోన్‌లో నిలబడగా, కాజోల్ మాత్రం ‘అవును’ అంటూ గ్రీన్ జోన్‌లోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు. వెంటనే ట్వింకిల్ ఖన్నా సరదాగా “అది పెళ్లి.. వాషింగ్ మెషీన్ కాదు కదా!” అని చమత్కరించారు. దీనికి కాజోల్ బదులిస్తూ, “నేను నిజంగానే అలా అనుకుంటున్నాను. మనం సరైన సమయంలో సరైన వ్యక్తినే పెళ్లి చేసుకుంటామని ఎవరు హామీ ఇస్తారు? గడువు ఉంటే ఎక్కువ కాలం బాధపడాల్సిన అవసరం ఉండదు. అలాగే, రెన్యువల్ ఆప్షన్ ఉంటే ఆ బంధానికి కొత్త అర్థం వస్తుంది” అని తన అభిప్రాయాన్ని స్పష్టంగా వివరించారు. అదే షోలో “డబ్బుతో ఆనందాన్ని కొనుగోలు చేయవచ్చా?” అనే మరో ప్రశ్న రాగా... కాజోల్ ‘లేదు’ అని సమాధానమిచ్చారు. “డబ్బు ఎక్కువగా ఉండటం వల్ల కొన్నిసార్లు నిజమైన సంతోషాన్ని అర్థం చేసుకునే అవకాశం కూడా కోల్పోతాం” అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమం చివర్లో ట్వింకిల్ సరదాగా “బెస్ట్ ఫ్రెండ్స్ ఒకరి మాజీలతో డేటింగ్ చేయకూడదు” అని కాజోల్‌ను ఆటపట్టించగా, ఆమె నవ్వుతూ “నోరు మూయ్!” అంటూ స్నేహపూర్వకంగా హెచ్చరించారు. వీరి మధ్య జరిగిన ఈ సంభాషణ నెట్టింట వైరల్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోకు సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్, ఆమిర్ ఖాన్, అలియా భట్ వంటి ప్రముఖులు రాబోయే ఎపిసోడ్‌లలో పాల్గొననున్నారు.



# పాసులు ఉన్నవారే రండి..
## ‘గ్లోబ్ ట్రాటర్’ ఈవెంట్‌కు వారికి నో ఎంట్రీ: రాజమౌళి

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ‘గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్’ ఈవెంట్‌పై కీలక ప్రకటన చేశారు. ఇది అందరికీ ప్రవేశం ఉండే ఓపెన్ ఈవెంట్ కాదని, కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు. ఈవెంట్ భద్రతా ఏర్పాట్లు, నిబంధనలపై గురువారం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

ఈవెంట్ విజయవంతం కావాలంటే అభిమానుల సహకారం ఎంతో అవసరమని రాజమౌళి పేర్కొన్నారు. “ఈవెంట్‌కు హాజరయ్యే ప్రతీ ఒక్కరి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు చాలా కఠినమైన సూచనలు జారీ చేశారు. దయచేసి అందరూ సహకరించాలి. ఇది ఓపెన్ ఈవెంట్ కాదు. కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే లోపలికి రావాలి” అని ఆయన స్పష్టం చేశారు.

కొందరు ఆన్‌లైన్‌లో పాసులు విక్రయిస్తున్నారని, ఇది ఓపెన్ ఈవెంట్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, అలాంటి వాటిని అస్సలు



నమ్మవద్దని రాజమౌళి తెలిపారు.

ఈవెంట్ వేదిక వద్దకు చేరుకునే మార్గాల గురించి కూడా ఆయన వివరించారు. “మీ పాసులపై క్యూఆర్ కోడ్‌లు ఉంటాయి. వాటిని స్కాన్ చేస్తే, వేర్వేరు ప్రాంతాల నుంచి వేదిక వద్దకు ఎలా చేరుకోవాలో స్పష్టమైన వీడియోల రూపంలో సూచనలు లభిస్తాయి” అని తెలిపారు. దారిపొడవునా సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో పోలీసులు ఈసారి భద్రత విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని, ఇది మనందరి భద్రత కోసమేనని రాజమౌళి అన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా 18 ఏళ్లలోపు పిల్లలకు, వృద్ధులకు ఈవెంట్‌కు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారని, కాబట్టి వారు ఇళ్ల వద్ద నుంచే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


ఎల్లుండి జరగనున్న ఈ ‘గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్’ ఈవెంట్ ఒక అద్భుతమైన దృశ్యకావ్యంగా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. దాదాపు 50,000 మందికి పైగా అభిమానులు ఒకేచోట హాజరుకానుండటంతో భారత సినీ చరిత్రలోనే ఇది అతిపెద్ద లైవ్ ఫ్యాన్ ఈవెంట్‌లలో ఒకటిగా నిలవనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేజ్, స్క్రీన్ (100 అడుగుల ఎత్తు, 130 అడుగుల వెడల్పు) ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేస్తుండటం విశేషం.

# ‘సంతాన ప్రాప్తిరస్తు’
## హిట్ ఖాయం అంటున్న మేకర్స్



ఈ మధ్యకాలంలో టాలీవుడ్‌లో చిన్న సినిమాల హవా నడుస్తోంది. ‘కోర్ట్’, ‘లిటిల్ హార్ట్స్’ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. గత వారం విడుదలైన ‘ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో’ కూడా సానుకూల స్పందన తెచ్చుకుంది. ఇదే కోవలో, ఈ వారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ‘సంతాన ప్రాప్తిరస్తు’ కూడా ఆ జాబితాలో చేరేలా కనిపిస్తోంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ ఆడియన్స్ లో మంచి హైప్ తెచ్చుకుంది. మేల్ ఫెర్టిలిటీ పాయింట్ తో రూపుదిద్దుకున్న ఈ చిత్రం తప్పకుండా ప్రజాదరణ పొందుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో ఓ ఆసక్తికరమైన కథాంశాన్ని ఎంచుకున్నారు. పిల్లలు కలగడం కోసం ప్రయత్నిస్తున్న ఓ జంట, భర్తకు స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటంతో ఎదుర్కొనే సమస్యల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ వినోదాత్మకంగా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విభిన్నమైన పాయింట్‌తో రాబోతున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌పై మంచి అంచనాలే ఉన్నాయి. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మధుర శ్రీధర్ రెడ్డి నిర్మించారు. వెన్నెల కిశోర్, తరుణ్ భాస్కర్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ శుక్రవారం (నవంబర్ 14) థియేటర్లలో విడుదల కానుంది.



# దర్శకత్వం చేస్తానంటున్న రానా

నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా ’లీడర్’ మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ ’అహింస’ మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా ’కాంత’ సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న ’కాంత’ తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.

# దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

దకేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ’ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. ’1920’ సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. ’ది కేరళ స్టోరీ’ విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత ’బస్తర్: ది నక్సల్ స్టోరీ’ చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు‘ అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. ‘పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.





# ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు ’పండగకు వస్తున్నారు’ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది.

ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.